పేదల ప్రభుత్వం మాది


పామిడిలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి

● ఎమ్మెల్యే వై. వెంకట్రామిరెడ్డి

పామిడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో డీటీ జీ లక్ష్మీనారాయణరెడ్డి అధ్యక్షతన పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన హామీల్లో 98 శాతం హామీలను సీఎం వైఎస్ జగన్ నెరవేర్చారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 35.60 లక్షల మంది పేదలకు ఇళ్లు మంజూరు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. పేదలకు ఇళ్లపట్టాలు ఇవ్వాలన్న ఉద్దేశంతో 90 రోజుల స్కీమ్‌ను ప్రవేశ పెట్టారన్నారు. ఈ పథకంతో గ్రామాల్లో కొత్తగా ఊర్లుల్లే వెలిశాయన్నారు. కేవలం పామిడి మండలానికి సంబంధించి 717 మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చిన ఘనత వైఎస్సార్‌సీపీది అన్నారు. అర్హతే ప్రామాణికంగా కులం, మతం, పార్టీ అన్నబేధం లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం జగన్ పాలన స్వర్ణ యుగాన్ని తలపిస్తోందన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు తన హయాంలో ప్రజా సొమ్మును దోచుకొని దాచుకున్నారన్నారు. మళ్లీ ప్రజలను దోచుకోవడానికి కమ్యూనిస్టులతో సైతం కలిసి జగన్‌ను ఎదుర్కొనేందుకు కుటిలయత్నాలు చేస్తున్నారన్నారు. బాబు ప్యాకేజీ పుత్రుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ వారికి వంతుపడుతున్న వారు దోపిడీదారులన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. తహసీల్దార్ ఆర్‌వీ సునితబాయి, ఎంపీడీఓ డీ ప్రభాకర్‌నాయక్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కే నారాయణరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కలూరు దిలీప్‌రెడ్డి, ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ ఎం లిఖిత, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూదన్‌రెడ్డి, పట్టణ, రూరల్ సచివాలయాల కన్వీనర్లు బీ ఆసిఫ్, ఎం కుమార్‌రెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, వైస్ ఎంపీపీ కాయల మహేష్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి అనుంపల్లి సూరి, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు మూలి నాగేశ్వర్‌రెడ్డి, ఓబులేసు, చుక్కలూరు రామచంద్రారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో సంక్షేమాభివృద్ధి

● ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెడుతోందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పేర్కొన్నారు. గురువారం తాడిపత్రి మండలం గంగాదేవిపల్లి, పులిప్రొద్దుటూరు, చుక్కలూరు, వరదాయపల్లి, కావేటిసముద్రంలో ప్రజా సంక్షేమ యాత్ర సాగింది. ఆయా గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. ఎమ్మెల్యే పేరు పేరునా ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వ పనితీరును ప్రజలు గమనించాలన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందివ్వడంలో సీఎం జగనన్న దేశంలో మొదటి స్థానంలో నిలిచారన్నారు. ప్రజల వద్దకు పాలన అనే లక్ష్యంతో సీఎం జగనన్న సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు ఏర్పాటు చేశారన్నారు. సంక్షేమ పథకాలకు సంబంధించి డబ్బు లబ్ధిదారులు బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేసి అవినీతి లేకుండా చేశారన్నారు. గ్రామాల్లో కక్షలు, ఘర్షణలకు దూరంగా ఉంచి ప్రజలు సుఖ శాంతులతో ఉండాలన్న లక్ష్యంతో మార్పు కోసం ప్రజా సంక్షేమయాత్ర చేపట్టామన్నారు. చుక్కలూరులో జగనన్న శాశ్వత,భూహక్కు, భూరక్ష భూ సర్వే కార్యక్రమాన్ని నంబర్ రాయి పాతి ప్రారంభించారు. ఏపీ సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కంచెం రాంమోహన్‌రెడ్డి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సజ్జలదిన్నె రాజు, మార్కెట్టు యార్డ్ చైర్మన్ హరినాథరెడ్డి, వైస్ చైర్మన్ ఓబుళరెడ్డి, యాడికి మాజీ జెడ్పీటీసీ వెంకట్రామిరెడ్డి, ఎంపీటీసీలు పవన్‌కుమార్‌రెడ్డి, మేరి, చుక్కలూరు సర్పంచ్ లలితకుమారి, నాయకులు రామేశ్వరరెడ్డి, భాస్కర్, విజయ్, రామాంజనేయులు, సరస్వతి, ఆకుల పెద్దనాగిరెడ్డి, రమణారెడ్డి, శంకర్‌రెడ్డి, పుల్లారెడ్డి, జయరామిరెడ్డి, హనుమంతరెడ్డి, కల్లూరు శ్రీనివాసులు, అంబటి రాఘవేంద్రరెడ్డి తదతరులు పాల్గొన్నారు.


ప్రజా సంక్షేమ యాత్రలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

ప్రజల చెంతకు ప్రభుత్వ పాలన


కందికాపులలో గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ

● ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

పుట్లూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయాల వ్యవస్థ ప్రవేశపెట్టి ప్రజల చెంతకు ప్రభుత్వ పాలనను తీసుకొచ్చారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. గురువారం ఆమె కందికాపుల, కోమటికుంట్ల గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్‌లను జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు ప్రభుత్వ సేవలను పొందటానికి మండల కేంద్రాలకు వెళ్లి సకాలంలో పనులు కాక అవస్థలు ఎదుర్కొనేవారన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ వచ్చిన తర్వాత సొంత గ్రామంలోనే అన్ని రకాలు ప్రభుత్వ సేవలు అందుతుండటం ప్రజలకు ప్రయోజనకరంగా మారిందని తెలిపారు. రైతులకు వ్యవసాయ సూచనలు అందించడంతో పాటు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తోందన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరను అందించి రైతు భరోసా కేంద్రాల వద్దే కొనుగోలు చేస్తున్న జగనన్న ప్రభుత్వం దేశంలోనే ఆదర్శంగా నిలించదన్నారు. ప్రజలకు ఎంతో మేలు చేస్తున్న ప్రభుత్వంపై దుష్టచతుష్టయం అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను నమ్మించడానికి ప్రయత్నిస్తోందన్నారు. నిత్యం ప్రజల మేలు కోసం ఆలోచించే జగనన్నకు మనమంతా ఎల్లప్పుడూ అండగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ భూమిరెడ్డి రాఘవరెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మూలి వెంకటరామిరెడ్డి, సర్పంచ్‌లు ఓబుశేషు, రామాంజినేయులు, మహేశ్వరరెడ్డి, నాయకులు శ్రీధర్‌రెడ్డి, వెంకటశివారెడ్డి, మల్లికార్జున, రామేశ్వరెడ్డి, నాగేశ్వరరెడ్డి, కంచెం శ్రీనివాసులరెడ్డి, నారపరెడ్డి, కొండారెడ్డి, మండల అధికారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

సజావుగా కౌన్సిల్ సమావేశం


సమావేశంలో పాల్గొన్న కౌన్సిల్ సభ్యులు

తాడిపత్రి అర్బన్: మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో గురువారం కౌన్సిల్ సమావేశం సజావుగా సాగింది. ఇన్‌చార్జ్ కమిషనర్ బండి శేషన్న ఆధ్వర్యంలో వైస్ చైర్మన్ అబ్దుల్ రెహామాన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మేనేజర్ చాంద్‌బాషా అజెండాలోని అంశాలన్నింటినీ చదివి వినిపించారు. అంశాలన్నింటినీ సభ్యులందరూ ఆమోదించారు. దీంతో ఇన్‌చార్జ్ కమిషనర్ కౌన్సిల్ మీట్ ముగిసిందని ప్రకటించారు.

పెన్షనర్స్ అసోసియేషన్‌కు విరాళం

తాడిపత్రి టౌన్: స్థానిక టీచర్స్‌కాలనీలో పెన్షనర్స్ భవనంలో గురువారం పట్టణానికి చెందిన విశ్రాంత పీడీ పుల్లారెడ్డి పెన్షనర్ అసోసియేషన్‌కు రూ.10 వేలు విరాళం అందించారు. సామాజిక సేవకు డబ్బు వెచ్చించనున్నట్లు అసోషియేషన్ అధ్యక్షుడు కత్తి లక్ష్మీనారాయణరెడ్డి తెలిపారు. సభ్యులు వీరారెడ్డి, ఆదినారాయణస్వామి, వెంకట్రామయ్య, అశ్వర్థరెడ్డి, సత్య ప్రసాద్‌రెడ్డి, చక్రపాణి, హనుమంతరెడ్డి, పెద్దయ్య, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

తిమ్మనచెరువులో వైద్యసేవలు


రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ కళ్యాణ్‌కుమార్

పెద్దపప్పూరు: తిమ్మన చెరువు గ్రామంలో గురువారం 104 ఫ్యామిలీ డాక్టర్ విధానంలో భాగంగా రోగులకు వైద్యసేవలు అందించారు. డాక్టర్ కళ్యాణ్‌కుమార్ రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్లు కంబయ్య, నాగరత్న,హెల్త్ ప్రొవైడర్ సుష్మలత, ఆశా కార్యకర్త నగీనా, డేటా ఎంట్రీ ఆపరేటర్ రాఘవ తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికలో కంపచెట్ల తొలగింపు


శ్మశాన వాటికలో జేసీబీతో శుభ్రం చేస్తున్న దృశ్యం

గుత్తి రూరల్: కొత్తపేట గ్రామంలోని శ్మశాన వాటికలో ఉన్న కంపచెట్లను వైస్ ఎంపీపీ సుద్దల తిరుపాలమ్మ, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ మండలాధ్యక్షుడు సుద్దల రాముయాదవ్ గురువారం తమ సొంత ఖర్చుతో తొలగించారు. గ్రామ శివారులోని జాతీయ రహదారి పక్కన ఉన్న శ్మశాన వాటికలో పెద్ద ఎత్తున పిచ్చి మొక్కలు, కంపచెట్లు మొలిచి లోపలకు వెళ్లేందుకు ఇబ్బందిగా మారింది. గ్రామంలో ఎవరైనా మృతి చెందితే అంత్యక్రియలు చేసేందుకు ప్రజలు అవస్థలు పడుతున్నారు. విషయం తెలుసుకున్న వైస్ ఎంపీపీ తిరుపాలమ్మ, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ మండలాధ్యక్షుడు రాము యాదవ్‌లో తమ సొంత ఖర్చులతో జేసీబీ యంత్రాన్ని ఏర్పాటు చేసి శ్మశాన వాటికలోని కంపచెట్లు, పిచ్చి మొక్కలను తొలగించారు. అలాగే దారి ఎగుడుదిగుడు ఉండటంతో వాటిని చదును చేశారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వాస్పత్రులు


రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి

పామిడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాడు–నేడు కార్యక్రమంలో కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వాస్పత్రులను తీర్చిదిద్దుతున్నారని ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే ఆయన స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. సకాలంలో రోగులకు వైద్యసేవలు అందించి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని ఈసందర్భంగా ఎమ్మెల్యే, ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్యసేవలు, అత్యాధునిక వైద్య పరికరాలు, ఆరోగ్యశ్రీ అమలుపై వైద్యాధికారి ఎల్లప్పతో సమీక్షించారు. నిర్మాణంలోఉన్న ఆస్పత్రి భవనాన్ని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పామిడిలో రూ.5.80 కోట్లు, గుంతకల్లులో రూ.13 కోట్లు, గుత్తిలో రూ.1.5 కోట్లతో ఆస్పత్రి భవనాలు నిర్మిస్తున్నామన్నారు. ఇదిలా ఉండగా పట్టణ నెహ్రూనగర్‌లో బాలాజీ ఎక్స్‌టెన్షన్ కాలనీలో గరుసురోడ్ల ఏర్పాటు, డ్రైనేజీల నిర్మాణాలను ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి పరిశీలించారు. త్వరలో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం పూర్తి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కే నారాయణరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కలూరు దిలీప్‌రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బోయ రామచంద్ర, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, పట్టణ సచివాలయాల కన్వీనర్ బీ ఆసిఫ్, జీ రాజశేఖర్‌రావు, టీటీ నాగభూషణ్‌రావు, రమేష్‌రెడ్డి, గోపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

పుట్లూరు: మండలంలోని శనగలగూడూరు గ్రామంలో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ యోగానందరెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి హాజరవుతారని, అధికారులు, వలంటీర్లు పాల్గొనాలని కోరారు.

డీటీగా లలిత బాధ్యతల స్వీకరణ



గుత్తి రూరల్: గుత్తి డిప్యూటీ తహసీల్దార్‌గా లలిత గురువారం బాధ్యతలు స్వీకరించారు. గుత్తి ట్రైనీ డీటీగా చేరిన లలిత రెవెన్యూ శాఖలో పూర్తి స్థాయిలో శిక్షణ పూర్తి చేసుకొని గుత్తి డీటీగా నియమితులయ్యారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం తహసీల్దార్ మహబూబ్ బాషా, డీటీ శ్రీలతను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గుత్తి డీటీగా బాధ్యతలు చేపట్టిన లలితను ఆర్ఐ సందీప్, వీఆర్‌ఓలు పవిత్ర, నాగరత్న, చంద్ర, శివారెడ్డి అభినందించారు.

కూలీల హాజరు పెంచండి

యల్లనూరు: ఉపాధి హామీ పనులకు సంబంధించి ప్రతి పంచాయతీలో కూలీల హాజరుశాతాన్ని పెంచాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ కొండన్న సిబ్బందికి సూచించారు. గురువారం ఉపాధి హామీ సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వర్కుఫైల్స్, జాబ్‌కార్డు అప్‌డేషన్, కూలీల హాజరు, కూలీల చెల్లింపుల విషయాలను చర్చించారు. త్వరలోనే సామాజిక తనిఖీలు జరుగుతాయని, రికార్డులు సక్రమంగా పెట్టుకోవాలన్నారు. ఏపీఓ షబ్బీర్‌బాషా, సాంకేతిక, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

టీబీ రోగులకు పౌష్టికాహారం పంపిణీ


పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న దృశ్యం

గుంతకల్లు రూరల్: స్థానిక కేసీ నారాయణ ఇంగ్లిషు మీడియం స్కూల్‌లో గురువారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 15 మంది టీబీ రోగులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ప్రిన్సిపల్ కే.శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు, డోనర్స్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం అందించారు. వేల్పూరి ప్రభాకర్, రంగస్వామి, ఇల్లూరు గోపాలకృష్ణ, మధుమోహన్, కోటేశ్వర ప్రసాద్, శ్రీనివాసులు, మహబూబ్ బాషా, వెంకటేశ్వర్లు, బండారు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి అండగా నిలవండి

● ఎమ్మెల్యే వై. వెంకట్రామిరెడ్డి


సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

గుంతకల్లు రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్లలో చేపట్టిన అభివృద్ధికి ప్రజలు అండగా నిలవాలని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం దంచర్లలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా తన కూతురు మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డితో ప్రతి ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం జగనన్న నవరత్నాలు పథకాలను ప్రవేశపెట్టారన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు ప్రజల గుమ్మం వద్దకే సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు అందించి ప్రజల గుండెల్లో చెరగని ముద్రను వేసుకున్నారన్నారు. నాడు– నేడు కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్ది విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. నాలుగేళ్లు ప్రజా సంక్షేమం కోసం పాటుపడ్డ తాము ఇంకా ఎక్కడైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించాలన్న ఉద్దేశంతో గడప గడప కార్యక్రమం చేపట్టామన్నారు. అభివృద్ధే ఆయుధంగా పనిచేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అఖండ మెజారిటీతో విజయం కట్టబెట్టాలని విన్నవించారు. ఎంపీడీవో జాషువా, ఎంపీపీ బీవీ మాధవి, సర్పంచ్ నారాయణస్వామి, ఎంపీటీసీ పరశురాముడు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మోహన్‌రావు, కిసాన్‌సెల్ జిల్లా కార్యదర్శి సోమిరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ గోవిందు నాయక్, కోఆప్షన్ సభ్యుడు సిపాయి బాషా, పాత కొత్తచెరువు సర్పంచ్ మల్లికార్జున, కొంగనపల్లి ఎంపీటీసీ హరి, నాయకులు అనంతయ్య, కే శవరెడ్డి, అనంతయ్య, ప్రభాకర్‌రెడ్డి, శాంత, శ్రీరాములు, గోపి, దివాకర్, రాజేష్‌రెడ్డి, ఆదినారాయణ, ఓబులేసు, ధనుంజయ, ఆచారి, రాము, వినోద్‌కుమార్ రెడ్డి, నాగిరెడ్డి , సాయి తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు కథనాలు రాస్తే ఊరుకునేది లేదు


మాట్లాడుతున్న జెడ్పీటీసీ భాస్కర్, కన్వీనర్ నరేష్

బుక్కరాయసముద్రం: ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, పథకాలపై తప్పుడు కథకాలు రాస్తే ఊరుకునేది లేదని జెడ్పీటీసీ భాస్కర్ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయ ఆవరణలో ఆయన వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అంకే నరేష్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కగానే నేరుగా వివిధ పథకాల కింద లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమవుతోందన్నారు. ఇందులో ఎక్కడా అవినీతి జరిగే వీలు లేదన్నారు. అయితే ఎల్లో మీడియా ప్రభుత్వంపై బురద జల్లేలా కథనాలు రాయడం సిగ్గుచేటన్నారు. మండలంలో ఉపాధి హామీలో కూలీలకు డబ్బు నేరుగా అకౌంట్లలో జమవుతున్నాయన్నారు. అయితే ఉపాధి హామీలో వైఎస్సార్ సీపీ నాయకులు అవినీతికి పాల్పడుతున్నారని తప్పుడు కథనాలు రాయడం తగదన్నారు. గత ప్రభుత్వంలో నీరు చెట్టు పథకం కింద టీడీపీ నాయకులు ప్రజాధనాన్ని దోచుకున్నా..ఎల్లో మీడియా నాడు ఏం చేసిందని ప్రశ్నించారు. ఆధారాలు లేకుండా కథనాలు రాసి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేవిధంగా ప్రయత్నిస్తే సహించేది లేదన్నారు. వైస్ ఎంపీపీ రామగోపాల్ రెడ్డి, చెదుల్ల, పొడరాళ్ల సర్పంచ్‌లు శ్రీనివాసరెడ్డి, ఎర్రిస్వామి, రేగడి కొత్తూరు, వెంకటాపురం, చెన్నంపల్లి, దయ్యాలకుంటపల్లి ఎంపీటీసీలు భాస్కర్‌రెడ్డి, కుళ్లాయప్ప, నాగయ్య, శివారెడ్డి, సాకే లక్ష్మీనారాయణ, రామోహన్, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కొళాయి, బిందెలకు నిప్పు


కాలిపోయిన బిందెలు, కుళాయి

గుత్తి రూరల్: మండలంలోని బేతాపల్లి గ్రామంలో గురువారం వేకువజామున గుర్తు తెలియని వ్యక్తులు తాగునీటి కొళాయి, బిందెలకు నిప్పు పెట్టారు. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఓ ఇంటి వద్ద ఉన్న కొళాయి వద్ద వంతుల కోసం ఉంచిన సుమారు 25 బిందెలు, బకెట్లకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. మంటలు పెద్ద ఎత్తున చెలరేగడంతో గమనించిన కాలనీ వాసులు భయాందోళనకు గురయ్యారు. కాగా అక్క కొళాయి విషయంలో గతంలో కూడా మూడుసార్లు బిందెలకు నిప్పు పెట్టారని స్థానికులు తెలిపారు. తాగునీటి కొళాయి అక్కడ నుంచి తొలగించే విషయంలో గతంలో ఇరు వర్గాల మధ్య గొడవలు కూడా జరిగాయి. విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామానికి వెళ్లి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. చిన్నపాటి విషయాలకు గొడవలకు దిగితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రీనివాసులు హెచ్చరించారు.

బాల్య వివాహాలతో జీవితాలు నాశనం


మాట్లాడుతున్న తహసీల్దార్ రమాదేవి

యల్లనూరు: బాల్యవివాహాలతో జీవితాలు నాశనమవుతాయని, తల్లిదండ్రులు ఈ విషయంలో చైతన్యవంతులు కావాలని తహసీల్దార్ రమాదేవి పేర్కొన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఏ గ్రామంలోనైనా బాల్య వివాహాలు జరుగుతుంటే వెంటనే సమాచారం ఇచ్చి ఆపేయాలన్నారు. చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేయడం వల్ల ఎన్నో కష్టనష్టాలు చవిచూడాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ కొండన్న, ఎంఈఓ చంద్రశేఖర్, ఏపీఎం ముత్యాలప్ప, వైద్యులు శివసాయి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవి, ఈఓఆర్డీ విజయశేఖర్‌నాయుడు, హెడ్‌కానిస్టేబుల్ సాంబశివరావు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

మండలాభివృద్ధికి కృషి చేద్దాం


ప్రగతి నివేదిక చదువుతున్న ఎంఈఓ గురుప్రసాద్

బుక్కరాయసముద్రం: ప్రజా ప్రతినిధులు, అధికారులంతా సమష్టిగా మండలాభివృద్ధికి కృషి చేద్దామని ఎంపీపీ సునీత పేర్కొన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా అధికారులు ఆయా శాఖల ప్రగతిని చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జెడ్పీటీసీ భాస్కర్ మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఎప్పటికప్పుడు సమస్యలు వెంటనే పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజా ప్రతినిధులకు కూడా తెలియజేయాలన్నారు. ప్రభుత్వ పథకాల్లో అవినీతి, అక్రమాలకు తావివ్వొద్దన్నారు. ఈఓఆర్డీ దామోదరమ్మ, ఏఓ శ్రీవాణి, వైస్ ఎంపీపీలు రామగోపాల్, జయలక్ష్మి, ఎంఈఓ గురుప్రసాద్, డాక్టర్లు శ్రీహర్ష, లక్ష్మీస్వాతి, ఏపీఓ శ్రీదేవి, ఉద్యాన శాఖ అధికారి శైలజ, ట్రాన్స్ కో ఏఈ ప్రతాప్‌కుమార్, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సచివాలయ ఉద్యోగులపై ఎంపీడీఓ ఆగ్రహం

యల్లనూరు: సమావేశాల విషయంలో సచివాలయ ఉద్యోగులు నిర్లక్ష్యంగా ఉన్నారని గురువారం ఇన్‌చార్జ్ ఎంపీడీఓ కొండన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ సమావేశాలకు హాజరుకాకపోవడం సరికాదన్నారు. ఈ సర్వీసు, ఆధార్ సేవలు, నివేదికల విషయంలో ఆలస్యం చేస్తున్నారన్నారు. ఈఓఆర్డీ విజయశేఖర్‌నాయుడు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

21న మెగా కంటి వైద్యశిబిరం

పామిడి: స్థానిక షాదీఖానాలో ఈనెల 21న పామిడి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు తెలిపారు. బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి వైద్యులు ఉచిత కంటి పరీక్షలతో పాటు అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తారన్నారు. ఓటర్, ఆధార్, రేషన్‌కార్డుల్లో ఏదోకటి లేదా ఏదైనా గుర్తింపుకార్డుల రెండు జిరాక్స్ కాపీలు, సెల్ నంబర్‌తో శిబిరానికి రావాల్సి ఉంటుందన్నారు.

దళితుల సమస్యలు పరిష్కరించండి

పెద్దవడుగూరు : మండలంలో దళితుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు కత్తుల కొండయ్య డిమాండ్ చేశారు. గురువారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లో భూమి లేని పేదలకు భూ పంపిణీలో అవకాశం కల్పించాలన్నారు. దళితులు భూ సమస్యలపై తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా పట్టించుకోవడం లేదన్నారు. దళితుల భూసమస్యలపై సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామన్నారు.

నేడు ప్రజా సంక్షేమయాత్ర

తాడిపత్రి టౌన్: ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తలపెట్టిన ప్రజా సంక్షేమయాత్ర శుక్రవారం కావేటి సముద్రంలో ప్రారంభమై సజ్జలదిన్నె, ఆలూరు గ్రామాల్లో కొనసాగనుంది. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు కోరాయి.

వలంటీర్‌పై టీడీపీ నేతల దాడి


తీవ్రంగా గాయపడిన వలంటీర్ హర్షవర్ధన్

యాడికి: మండలంలోని పుప్పాల గ్రామంలో వలంటీర్‌పై టీడీపీ నాయకులు గురువారం రాత్రి దాడి చేశారు. బాధితుడి వివరాల మేరకు..గ్రామానికి చెందిన హర్షవర్ధన్ ఏడాదిన్నర నుంచి వలంటీర్‌గా పని చేస్తున్నాడు. 'అయితే నువ్వు రావడంతో మా మద్దతుదారుడైన వలంటీర్‌ను తొలగించారు' అంటూ రాత్రి 9 గంటల సమయంలో సర్పంచు దేవేంద్ర(టీడీపీ మద్దతుదారుడు) అనుచరులు గంగిరెడ్డి, ప్రభాకర్ కులం పేరుతో దూషిస్తూ వలంటీర్‌పై దాడి చేశారు. ఘటనలో హర్షవర్ధన్ పెదవికి తీవ్రగాయాలయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు అతడిని తాడిపత్రి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్యులు అతడిని అనంతపురం రెఫర్ చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా ఏడాదిన్నర క్రితం కూడా హర్షవర్ధన్‌పై దేవేంద్ర అనుచరులు దాడి చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు.

దళితులపై దాడులు ఆపాలి

పామిడి: ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులను ఆపాలంటూ ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకేహరి అన్నారు. గురువారం ఆసంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎద్దులపల్లిరోడ్డులోని అంబేడ్కర్ సర్కిల్‌లో ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో ఆసంఘం నాయకులు, రామాంజనేయులు, నాగేంద్ర, రామకృష్ణ, రవి, మారుతి, రజత్‌భార్గవ్, దేవప్ప, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి వలంటీర్ల అభినందనసభలు

తాడిపత్రి టౌన్: మండల వ్యాప్తంగా శుక్రవారం నుంచి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అధ్యక్షతన గ్రామ/వార్డు సచివాలయ వలంటీర్ల అభినందన సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రంగారావు ఓ ప్రకటనలో తెలిపారు. ఆలూరు, వెంకటరెడ్డిపల్లి, ఊరుచింతల, భోగసముద్రం గ్రామ వార్డు సచివాలయ వలంటీర్ల అభినందన సభ శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు ఆలూరు సచివాలయంలో జరుగుతుందని పేర్కొన్నారు. ఈనెల 22న వంగనూరు గ్రామ సచివాలయం , 24న దిగువపల్లి గ్రామ సచివాలయం, 25న యర్రగుంటపల్లి గ్రామ సచివాలయం, 26న చిన్నపొలమడ సచివాలయంలో అభినందన సభ ఉంటుందని తెలిపారు.

జూనియర్ ఇంటర్ ప్రవేశాలు ప్రారంభం

పామిడి: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2023–24కు సంబంధించి జూనియర్ ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ సుభద్రమ్మ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాలలో బైపీసీ, ఎంపీసీ, సీఈసీ, ఎంఈసీ, ఒకేషనల్ కోర్సులకు సంబంధించి ఇంగ్లిష్, తెలుగు మీడియంలో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

కూలీలకు వసతులు కల్పించండి

యాడికి: ఉపాధి కూలీలకు పనుల వద్ద వసతులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరాముడు యాదవ్ కోరారు. గురువారం చందన గ్రామంలో సుద్దగుట్ట వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రతి కూలీకి 200 పనిదినాలు కల్పించాలని, 15 రోజుల్లోనే వేతనాలు అందేటట్లు చూడాలన్నారు. సంఘం మండలాధ్యక్షుడు రంగస్వామి పాల్గొన్నారు.